క్లుప్తంగా

సోదర భావంతో కలిసి మెలగాలి



కొత్తపల్లి: జాతీయ పౌరహక్కుల దినోత్సవాన్ని కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ జయరాములు మాట్లాడుతూ పలు గ్రామాల్లో అంటరానితనం కొనసాగుతుందని, అందరికి దేవాలయాల్లో ప్రవేశం ఉండాలని, హోటల్ వద్ద రెండు గ్లాసుల పద్ధతి ఉండరాదని, అన్ని కులాల వారు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. మద్దూరు ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానమే అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, కొండా రెడ్డి, కొండప్ప, బన్ని కృష్ణయ్య పాల్గొన్నారు.



మాగనూర్: మండలంలోని నేరడగం గ్రామంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పోలీసులు ప్రతినెల చివరి రోజున గ్రామాల్లో ప్రజలకు, గ్రామపెద్దలకు, యువకులకు, విద్యార్థులకు పౌరహక్కులపై వివరించారు.కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, కానిస్టేబుళ్లు కృష్ణప్రసాద్, ఆనంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



దామరగిద్ద: మహిళల ఆత్మగౌరవం కోసం పని చేసే సఖి సేవలపై ప్రతి మహిళా అవగాహన కల్గి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రూప, సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ రమాదేవి, కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని బాన్‌పల్లి రైతు వేదికలో అంగన్‌వాడీ కార్యకర్తలకు గృహహింస చట్టం, లింగవివక్ష లేని సమాజం, బాలిక విద్య, మహిళల సంరక్షణ చట్టాలు, సఖీ సేవలు, లక్ష్యాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతం కోసం కృషి చేయాలి



మరికల్: గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు ఎంతో అవసరమని జిల్లా నూతన అధ్యక్షులు సత్యయాదవ్ అన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి శుక్రవారం మరికల్‌కు రావడంతో మండల నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేణు, రాజేష్, రమేశ్వర్‌రెడ్డి, శివ, వెంకటేష్, సాగర్, సురేందర్, నిఖిల్ పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ఎంఈఓ తనిఖీ



కృష్ణా: మండలంలోని హిందుపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఎంఈఓ నిజాముద్దీన్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, 10వ తరగతి విద్యార్థుల స్లిప్ టెస్ట్, గ్రాండ్‌టెస్ట్, పరీక్షలకు సన్నద్ధత ఇతర విషయాలపై ఎస్ఓ షాలినితో చర్చించారు. ఇందులో సీఆర్‌పీ అమీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, తదితరులు ఉన్నారు.

వెండి ఆభరణాలు వితరణ

చిన్నచింతకుంట: మండలంలోని అమ్మాపురం కురుమూర్తి స్వామికి కౌకుంట్ల మండలం ముచ్చింతలకి చెందిన భక్తులు సుజాత, మహేందర్‌రెడ్డి దంపతులు 10 తులాల మిశ్రమ వెండి ఆభరణాలను వితరణ చేశారు. శుక్రవారం ఆలయం కార్యాలయంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఈఓ మధనేశ్వర్‌రెడ్డికి అందజేశారు.

'పది' విద్యార్థులను ప్రోత్సహించాలి

సాక్షి, నెట్‌వర్క్: నారాయణపేట మండలంలోని జాజాపూర్, కొల్లంపల్లి, కోటకొండ, బొమ్మనుపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం తెల్లవారుజామునే ఆయా పాఠశాలలో చదివే విద్యార్థుల ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి సూచనలు చేశారు. పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇంటి దగ్గర చదువుకునే విధంగా ప్రోత్సహించాలని, ఉదయం నాలుగు గంటలకే నిద్రలేపాలని కోరారు. పరీక్షల సమయంలో టీవీలు, మొబైల్ ఫోన్ వాడకం తగ్గించాలని తెలిపారు.



గుడెబల్లూర్‌లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి సూచనలు ఇస్తున్న ఉపాధ్యాయులు

■ కృష్ణా మండలంలో పదో తరగతి సీ గ్రేడ్ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే తప్పనిసరిగా వారి తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఉందని క్లస్టర్ హెచ్ఎం గణేష్ సింగ్ సూచించారు. శుక్రవారం ఉదయం మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలోని పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో విద్యార్థి చదువుపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తిరుమలరావ్, అర్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

■ మద్దూరు మండలంలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు అయ్యే వరకు ఎలాంటి పనులు చెప్పవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులు సూచించారు. మండలంలోని రెనివట్ల పాఠశాలలో తలుపు తట్టండి కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజునాయక్, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, బ్రహ్మయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.



జాజాపూర్ లో విద్యార్థుల ఇంటికి వెళ్లిన ఉపాధ్యాయులు

■ మాగనూర్ మండలంలో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల ఇళ్లను తలుపు తట్టండి కార్యక్రమం మండలంలోని వడ్వాట్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి విద్యార్థుల ఇళ్లను హెచ్ఎం గురు రాజారావు ఆధ్వర్యంలో సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలపై సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలం

నారాయణపేట ఎడ్యుకేషన్: మార్చి 5వ తేదీ నుంచి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై డీఐఈఓ సుదర్శన్ రావ్ ఆధ్వర్యంలో శుక్రవారం తన కార్యాలయంలో లెక్చరర్లకు సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బెన్‌షాలం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 5వ తేదీ నుంచి జరిగే ఇంటర్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం నోడల్ ఆఫీసర్ సుదర్శన్‌రావ్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై కాంగ్రెస్ నాయకుల ఆందోళన

మరికల్: మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలమైన సర్వే నంబర్ 1లో ఉన్న స్థలం కబ్జాకు గురికావడంతో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అక్కడికి వెళ్లి పాతిన రాళ్లను తొలగించారు. మరికల్ పెద్దచెరువుకు అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే రాళ్లు పాతారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పాతిన రాళ్లను గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, వీరన్న, రాజు, సత్యన్న, రామకృష్ణ, రఘు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.



కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

ధన్వాడ: నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు కందనూర్ రహిమాన్‌ఖాన్, మండల నాయకులు నరేందర్‌గౌడ్, లక్ష్మయ్య, గోవర్ధన్‌గౌడ్, రాములు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఆయనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.



మాట్లాడుతున రహీమన్‌ఖాన్

'పది' ప్రాక్టీస్ టెస్ట్‌ను పరిశీలించిన ఆర్జేడీ

ధన్వాడ: మండలంలోని గున్ముక్ల గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మొదటి ప్రాక్టీస్ టెస్ట్‌ను ఆర్జేడీ విజయలక్ష్మి పరిశీలించారు. విద్యార్థులకు సమర్థ్యాలు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధులను చేయాలన్నారు. ఎల్ఐపీ కార్యక్రమం అమల్లో భాగంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా సమీక్షించాలని తరగతి బోధనను ప్రతి వారం పరిశీలించాలని సూచించారు. ఇందులో డీఈఓ గోవిందరాజులు, ఏఎంఓ విద్యాసాగర్ ఉన్నారు.

మహిళ అదృశ్యం

కోస్గి రూరల్: మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలోని ముశ్రీఫా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. ముశ్రీఫా గ్రామానికి చెందిన చాకలి వీరప్ప, చాకలి కిష్టమ్మకు 38 ఏళ్ల క్రితం వివాహమైంది. ఈ నెల 16 రాత్రి ఆమె పిల్లలతో కలిసి నిద్రించారు. తెల్లవారుజామున చూసే సరికి కిష్టమ్మ కనిపించలేదు. వారం రోజులుగా బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. భర్త వీరప్ప శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోస్గి రూరల్: నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గుండుమాల్ గ్రామానికి చెందిన దండ వెంకటయ్య గుండుమాల్ వాగు నుంచి తన సొంత ట్రాక్టర్‌లో ఇసుకతో బయలు దేరాడు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కాపుకాచి తిరుమలగుట్ట దగ్గర పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. దండ వెంకటయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

సైన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం



దామరగిద్దలో సైన్స్ ల్యాబ్‌లో పరికరాల పనితీరును తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

- ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు
- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీవీ రామన్ సైన్స్‌లో చేసిన అద్భుత కృషి ఫలితంగానే రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తెలిసిందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

■ దామరగిద్ద మండలంలోని దామరగిద్ద, విఠలాపూర్ గ్రామాల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచణ, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

■ మరికల్‌లో సైన్స్ మేళాను ఎంఈఓ మానోరంజని ప్రారంభించారు.

■ కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జెడ్పీహెచ్ఎస్‌లో ఎంఈఓ ఆంజనేయులు విద్యార్థులతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ కృష్ణా మండలంలోని ముడుమాల్‌లో రాకెట్ తయారీతో పాటు ఇతర కృత్యాలు చాలా అద్భుతంగా తయారు చేశారని ఎంఈఓ నిజాముద్దీన్ అన్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

■ మాగనూర్ మండలంలోని వడ్వాట్ విద్యార్థులు సైన్స్ పరికరాలు తయారు చేసి, ఉపయోగాల గురించి చక్కగా వివరించారు.

■ మక్తల్ పట్టణంలో డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

■ యల్లమ్మకుంట పాఠశాల, అబ్యాస పాఠశాల్లో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

■ ఊట్కూరు విద్యార్థుల సైన్స్ ప్రయోగాలను ప్రయత్నించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

■ మద్దూరు టాలెంట్ టెస్టును ఉన్నత పాఠశాల అవరణలో నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

■ కోస్గి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్‌కు సంబంధించిన అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముశ్రీఫా, మీర్జాపూర్, బోగారంతో వేడుకలను నిర్వహించారు. ఇందులో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



ముశ్రీఫా పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



ముడుమాల్‌లో..

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

మాగనూర్: వేసవిలో తాగునీరు సరిపోక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మండలంలోని అంబేడ్కర్ చౌరస్తా దగ్గర మిషన్ భగీరథ గ్రిడ్ పైప్‌లైన్ లీకై నీరు వృథాగా పోతోంది. శుక్రవారం 'సాక్షి'లో వార్త రావడంతో అధికారులు స్పందించారు. గ్రిడ్ పైపు లీకేజీ కి మరమ్మతు చేసేందుకు అధికారులు పనులు మొదలు పెట్టారు. కొన్ని రోజులుగా లీకేజీతో నీరు కలుషితంతో పాటు తాగునీరు అందక పడుతున్న ఇబ్బందులు తొలగించడంపై ఉమ్మడి మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



లీకేజీ దగ్గర మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



ప్రత్యేక అలంకరణ లో స్వామివారు..

నారాయణపేట రూరల్/ధన్వాడ: జిల్లా కేంద్రానికి సమీపంలోగల కాళబెళగుండె బసదేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించి అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

■ విశ్వహిందు పరిషత్ జిల్లా నూతన అధ్యక్షులు డాక్టర్ రాంబాబు పట్టణంలోని యాద్గీర్ రోడ్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. పట్టణంలోని శివలింగేశ్వర స్వామి దేవాలయం, మండలంలోని జలాల్ పూర్ కర్రెప్ప స్వామి ఆలయాల్లో అన్నదానం చేశారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లి శివాలయంలో మండల సాగర సంఘం అధ్యక్షులు ఎల్లప్ప సాగర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న సాగర సంఘం నాయకులు



అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు

రేపు బహుమతుల ప్రదానం

నారాయణపేట రూరల్: పది విద్యార్థులకు మార్చి 2న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతలకు ఆదివారం బహుమతుల ప్రదానం చేస్తున్నట్లు నిర్వాహకులు షేర్ పారిజాత, శేరి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో వేరువేరుగా మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. ఇరు విభాగాల్లో టాప్‌టెన్ ర్యాంకర్లకు ప్రత్యేక బహుమతులు, ప్రోత్సాహక బహుమతి అందిస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సింగారం క్రాస్‌రోడ్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కార్యక్రమం ఉంటుందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

చదువుతోపాటు నైతిక విలువలు నేర్చుకోవాలి



టాపర్లకు నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

నారాయణపేట రూరల్: విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను నేర్చుకోవాలని స్వామి వివేకానంద సామాజిక సేవా సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కృష్ణస్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఎస్వీఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని, మంచి మార్కులు సాధించాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణను కలిగి ఉండాలని, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించాలన్నారు. అనంతరం గతేడాది కళాశాల టాపర్లుగా నిలిచిన గోపాల్, జ్ఞానేశ్వరి, శిరీషలకు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషమ్మ, యాజమాన్య సభ్యులు భగవంతురెడ్డి, నరసింహులు, బస్వరాజు, విజయలక్ష్మి, సాయిలీల పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

మరికల్: మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎంపీడీఓ కొండన్న భూమిపూజ చేశారు. పైలెట్ గ్రామం కింద ఎంపికైన పల్లెగడ్డలో మొదటి ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుడితో కలిసి అధికారులు ప్రభుత్వ నింబంధనల ప్రకారం ముగ్గు వేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సూర్యమోహన్‌రెడ్డి, హరీష్, వీరన్న, రఘుపత్తిరెడ్డి, రఘు, రాజు, చెన్నయ్యలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీడీఓ

టిప్పర్ ఢీ: ఇద్దరికి గాయాలు

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఆర్వోబీ వద్ద స్కూటీని టిప్పర్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు గాయపడ్డారు. శుక్రవారం కౌకుంట్ల మండలం రాజోలికి చెందిన శ్రీకాంత్, లింగేష్ అనే యువకులు స్కూటీపై దేవరకద్ర ఆర్వోబీ వద్ద వెళ్తున్నారు. వారిని టిప్పర్ ఢీకొనగా ఇద్దరికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మట్టి సేకరణ

చిన్నచింతకుంట: మండలంలోని అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయం వద్ద ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం అధికారులు మట్టి సేకరణకు పనులు చేపట్టారు. డ్రిల్లింగ్ మిషన్ల ద్వారా 30 అడుగుల లోతు నుంచి మట్టిని సేకరిస్తున్నారు. ఈ పనులను ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈఓ మధనేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కురుమూర్తి స్వామి ఆలయం వద్ద ఘాట్‌రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.110 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అధికారులు పనులు చేపట్టేందుకు మట్టిని సేకరిస్తున్నారని తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మక్తల్: మండలంలోని జక్లేర్‌లో ప్రాథమిక కోన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం చంద్రకళ, ఎచ్ఎం నర్సింహులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీలత పాల్గొన్నారు. బ్యాంకు క్యాషియర్ స్వాతి రాజేష్ ప్యాడ్లు అందజేశారు.



జక్లేర్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా..